ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి

సివిల్ అప్పీల్ నెం.106/2011

ఆంధ్రకేసరి కాలేజ్ ఒఫ్ ఎడ్యుకేషన్ మరియు ఇంకొక ... అప్పీలుదారుడు

వర్సెస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మరియు ఇంకొకరు .... ప్రతివాదులు

సివిల్ అప్పీల్ సంఖ్య :110/2011

హూలిమేరి సాంకేతిక విద్యా మరియు సైన్స్ విద్యా సంస్థ ... అప్పీలుదారుడు

మరియు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ఇతరులు ... ప్రతివాదులు

రిట్ పిటిషన్ (సివిల్) సంఖ్య: 244/2007

హూలిమేరి సాంకేతిక మరియు సైన్స్ విద్యా సంస్థ ... అప్పీలుదారుడు

వర్సెస్

భారత కేంద్ర ప్రభుత్వము మరియు ఇంకొకరు ... ప్రతివాదులు

తీర్పు

ఇందు మల్హోత్రా, న్యాయమూర్తి

1. ప్రస్తుత సివిల్ అప్పీలు మరియు రిట్ పిటిషన్ , 21-03-2005 నాటి జి.ఒ.ఎమ్. నెంబర్.57, తేదీ.16-11-2006 నాటి జి.ఒ.ఎమ్. నెంబర్.92 మరియు 06-12-2006 నాటి జి.ఒ.ఎమ్. నెంబర్.98 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (ఇక ముందు సవాలు కాబడిన జి.ఒ.ఎమ్.ఎస్ లుగా చెప్పబడు) ఆంధ్రప్రదేశ్లో , 2006-2007 విద్యా సంవత్సర అమలులో బి.ఎడ్ కోర్సులలో ప్రవేశము కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కూర్చిన నియమముల యొక్క అధికారమును సవాలు చేస్తూ దాఖలు చేయబడినవి. పేర్కొన్నజి.ఒ.ఎమ్.ఎస్ లు నేటికీ అమలులో ఉన్నవి. అంతిమ విచారణ సమయంలో , రిట్ పిటిషన్ (సివిల్) సంఖ్య .244/2007 లో హాజరైన వకీలు, ఒక్కరే, విచారణ వత్తిడి చేయుట జరిగినది , అందువలన, మేము, రిట్ పిటిషన్ లోని వాస్తవముల దృష్ట్యా, వాజ్యం నిర్ణయించుచున్నాము.

2. పిటిషన్ దారు – విద్యా సంస్థ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే , క్రిస్టియన్ అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థగా, అనుమతించబడిన,అల్ప సంఖ్యాక వర్గ సంస్థ తేదీ.20-03-2005 నాటి జి.ఒ.ఎమ్. సంఖ్య55, ప్రకారంగా మొత్తం సీట్లలో యాజమాన్య కోటగా 85 % శాతం , సీట్లు, అల్ప సంఖ్యాక వర్గ విద్యార్ధులతో భర్తీ చేసుకొనుటకు, అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థలకు అనుమతి ఇవ్వబడినది.

3. పిటిషన్ దారు – విద్యా సంస్థ,ఈ క్రింది ఆధారములపై సవాలు చేసిన జి.ఒ.ఎమ్.ఎస్. , ను సవాలు చేస్తూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది. :-

i) తేదీ.21-03-2005 నాటి జి.ఒ.ఎమ్.ఎస్. సంఖ్య 57 నందలి నిభందన 3(i) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్దేశము ప్రకారం , అభ్యర్ధుల అల్ప సంఖ్యాక వర్గ హోదా నిర్ణయ ప్రమాణములు, ఈ క్రింది విధముగా ఉండవలెను :

> “ పైన పేర్కొన్న ఆరవ ఉత్తర్వులలోని(జి.ఒ.ఎమ్.నె o.6)నిబంధనలు స్వార్ధమునకు వినియోగించుకుంటూ, విద్యార్ధులు /అభ్యర్ధులు , రాత్రికి రాత్రి , మత మార్పిడికి దృవపత్రములు, పొందుతున్నట్లుగా సమాచారములు ఉన్నందున్న ఈ క్రింది

నిబంధన నిర్దేశించుట జరిగినది. **అల్ప సంఖ్యాక వర్గ కాలేజీలో , బి.ఎడ్. , కొరకు అందు 85% శాతం యాజమాన్య కోటా క్రింద ప్రవేశం కోరుతున్న అభ్యర్థుల అల్ప సంఖ్యాక వర్గ హోదా నిర్ధారణ కొరకు , సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ , లేక విద్యనభ్యశించిన స్కూల్** నుండి సర్టిఫికేట్(టి.సి) లే ఆధారములు. ఈ బదిలీ సర్టిఫికేట్ లేని సందర్భంలో , నిర్దేశిత ప్రోఫార్మాలో (ఎనెక్సర్-1) అతడు/ఆమె విద్యనభ్యశించిన విద్యా సంస్థ ప్రాధానోపాధ్యాయుడి నుండి సర్టిఫికేట్ పొందవలేను. దొంగ, అల్ప సంఖ్యాక వర్గ సర్టిఫికెట్లు సమర్పించు అభ్యర్థులపై పద్దతి క్రమం అనుసరిస్తూ, వారి సీట్లు కోల్పోవటమే కాకుండా సంభందిత ఐ.పి.సి. , సెక్షన్లకు లోబడి, చర్యలు చేపట్టవలెను."

(నొక్కి చెప్పుట ఇవ్వబడినది)

ii) రెండవ ముఖ్య , సవాలు ఆధారము ఏమనగ తేదీ.16-11-2006 నాటి జి.ఒ.ఎమ్.

నె o.92. ప్రకారం నిబంధన 4 (viii) ఈ క్రింది విధముగా ఏర్పాటు చేసినది:-

"( Viii) జారీ చేయబడిన తేదీ.21-03-2006, స్కూల్ విద్యా (టి.ఆర్.జి-ఎ1)

విభాగము , జి.ఒ.ఎమ్.నెం.57 లోని ఉత్తర్వులను అనుసరించి, విద్యార్థుల అల్ప సంఖ్యాక వర్గ హోదా నిర్ణయించబడును. "

అనుమతించిన సీట్ల సంఖ్య మేరకు , ఎడ్ సెట్ నందు ఇవ్వబడిన ర్యాంక్ ఆధారితమైన మెరిట్ క్రమంలో, ప్రవేశము కొరకు సాధారణ మార్గదర్శకములు క్లాజు 5 నందు వివరించబడినది.

అల్ప సంఖ్యాక వర్గ సంఖ్యాక వర్గ విద్యాసంస్థల విషయంలో , ప్రవేశం కొరకు కూడా క్లాజు6నిర్దేశించినపద్ధతి కెంద్రీకృత కౌన్సిలింగ్ ఒకటి.

iii)తేదీ.16-11-2006 నాటి జి.ఓ.ఎమ్. సంఖ్య 92 నాకు తేదీ 06-12-2006 నాటి జి.ఓ.ఎమ్. సంఖ్య 98 ద్వారా చేసిన సవరణ సవాలు చేయబడిన మూడవ ఆధారము.సవరణ ద్వారా ,ఈ క్రింది క్లాజు చేర్చబడినది.

"(8) క్లాజు iii) (బి) నందు, ఉప–క్లాజు పేరా (10) తదుపరి, ఈ క్రింది విధముగా చేర్చవలెను:–

(10ఎ). ఎడ్.సెట్ – ఎసి , ప్రవేశముల , కన్వీనర్ , దశల వారీగా కౌన్సింగ్ నిర్వహించవలెను. అవసరమైనచో ఎడ్.సెట్ ఆఖరి ర్యాంక్ వరకు **ఎడ్.సెట్ – ఎసి , ప్రవేశములు, కన్వీనర్ , రిజర్వేషన్ నిబంధనలు అనుసరించుచు , ప్రభుత్వ ప్రతినిధి సమక్షంలో ఎయిడ్–లభించని కాలేజీలకు చెందిన మిగిలిపోయిన సీట్లు అల్ప సంఖ్యాకేతర అభ్యర్థులతో భర్తీ చేయవల్సిన వచ్చినప్పుడు భర్తీ చేయవలెను.**

iv)భర్తీ కాకుండాఉన్న 85% శాతం మేనెజెమెంట్ కోటా క్రింద సీట్లు , మెరిట్ ఆధారంగా అల్ప సంఖ్యాక వర్గానికి చెందని విద్యార్థులకు , కన్వీనర్ కేటాఇన్చవచ్చునని , తేదీ.06-12-2006 నాటి జి.ఓ.ఎమ్.సంఖ్య 98 ద్వారా ఇచ్చిన ఉత్తర్వులు , భారత రాజ్యాంగంలోని నిభంధన 30(1) ప్రసాదించిన అల్ప సంఖ్యాక వర్గ సంస్థల నిర్వాహణ కిచ్చిన హక్కులలో అనుచిత ప్రవేశము, వంటిదని వాది – విద్యా సంస్థ తరపున వాదన సమర్పించుట జరిగినది.

2. సవాలు చేయబడిన జి.ఓ.ఎమ్.ఎస్ ఏ విధంగానూ వాది – విద్యా సంస్థల ప్రాధమిక హక్కుల ఉల్లంఘన జరగలేదని, ప్రతివాది – రాష్ట్రము, వాదించుట జరిగినది.

4.1. వెలుగులోకి వచ్చిన గణాంక ఆధార సమాచారము , వెల్లడించినట్లు , చాలామంది అల్ప సంఖ్యాక వర్గ విద్యాసంస్థలలో ప్రవేశం పొందుటకు రాత్రికి రాత్రి మత మార్పిడికి పాల్పడుతున్న కారణంగా విద్యార్థి యొక్క అల్ప సంఖ్యాక వర్గనికి చెందు హోదా నిరూపించుకొనుటకు, ఎస్.ఎస్.సి ధృవ పత్రము ఆధారము అను నిబంధన విధించుట జరిగినది.

4.2. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లోని విశిష్టతకు లోబడి , వాది–విద్యా సంస్థ , మేనేజిమెంట్ కోటాకు చెందిన 85 % సీట్లను అల్ప సంఖ్యాక వర్గ విద్యార్ధులతో నింపుకొనుటకు నిరాటంకమైన హక్కు కల్గి ఉన్నది ఏది ఏమైనప్పటికి, అల్ప సంఖ్యాక వర్గ విద్యాసంస్థకు చెందిన మేనేజిమెంట్ కోటా సీట్లు అల్ప సంఖ్యాక వర్గ విద్యార్ధులతో భర్తీ కాకుండా ఉన్నట్లైతే , అటువంటి సీట్లు , కామన్ ఎంట్రన్స్ టెస్టులో విశిష్టత ఆధారంగా , అటువంటి అభ్యర్ధులకు , కన్వీనర్ కేటాయించును.

5. మేము, ఇరు పక్షముల న్యాయవాదుల వాదనలు విన్నాము, మరియు రికార్డులోని విషయములను పరిశీలించినాము, ఇరు పక్షములు సమర్పించిన వ్రాత పూర్వక వాదనలు కూడా మేము పరిశీలన చేయుదము :

5.1. తేదీ 21–03–2005 నాటి జి.ఓ.ఎమ్ సంఖ్య 57,మేనేజిమెంట్ కోటా లో ప్రవేశము కోరు అల్ప సంఖ్యాక వర్గ అభ్యర్ధుల హోదా నిశ్చాయించుటకు, జారీ చేయబడినది. జి.ఓఎమ్., చేసిన ఏర్పాటు ప్రకారంగా, ఒక అభ్యర్ధి చేయు, చెల్లదగు కోరుకున్న హక్కు అనగా అతను /ఆమె ప్రవేశము కొరకు అర్హులగుటకు, అల్ప సంఖ్యాక వర్గ మతమునకు చెందునని, తెల్పుటకు ఎస్.ఎస్.సి /ట్రాన్సఫర్ ధృవ పత్రము ఆధారము.

నమోదైన గణాంక ఆధార సమాచారము హై కోర్ట్ సమక్షానికి ప్రవేశ పెట్టబడినది. అది ప్రశ్నించిన తీర్పులో రికార్డ్అయినది మరియు అల్ప సంఖ్యాక వర్గ విద్య సంస్థలలో , మేనేజిమెంట్ కోటా క్రింద ప్రవేశము కోరకు , ఇతర కులములకు చెందిన విద్యార్ధులు , బాప్టిజమ్ ధృవ పత్రములు పొందిన విషయం విశేషంగా' పేర్కొనుట జరిగినది.

ప్రతివాది – ప్రభుత్వం హై కోర్ట్ సమక్షంలో సమర్పించిన అదనపు కౌంటర్ అఫిడవిట్లో మతమర్పిడి ధృవ పత్రముల ఆధారముగా అత్యధిక సంఖ్యలో ప్రవేశములు జరిగినట్లు వెల్లడించుట జరిగినది. , బాప్టిజమ్ ధృవ పత్రముల ఆధారముగా , నిజామాబాద్ చెందిన న్యూ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు 200 విద్యార్థులలో 68 మంది , కర్నూల్, రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు 136 మందిలో 90 మంది , భోన్ గిర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు 102 మందిలో 82 మంది , సిర్సిల్లా కు చెందిన జ్యోతి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు 85 మందిలో 60 మంది , ఖమ్మంకు అన్నిబిసెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన 102 మంది, ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు 102 మందిలో 85 మంది విద్యార్థులు , బాప్టిజమ్ ధృవ పత్రముల ఆధారముగా ,ప్రవేశములు అనుమతించుట జరిగినది. చేపట్టిన దర్యాప్తులో వెల్లడించుట ' జరిగినది. ఇందులోని చాలా సందర్భాలలో , ప్రవేశ పరీక్షకు సమర్పించిన దరఖాస్తుల తేదీ తరువాత అభ్యర్థులు అమంతాము క్రైస్తవులుగా ప్రకటించుట జరిగినది. అటువంటి విస్తారమైన ధృవీకరణ పత్రముల దుర్వినియోగం , దృష్ట్యా అర్హత లేని అభ్యర్థుల బాప్టిజమ్ ధృవ పత్రములను నిరోధించుటకు, అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థలలో, మేనేజిమెంట్ కోటాలో, అర్హులైన విద్యార్థులకు మాత్రమే ప్రవేశము అనుమతించుటకు , రాష్ట్ర ప్రభుత్వం, సరియైన దని భావించితేదీ 21-03-2005 నాడు జి.ఓ.ఎమ్.సంఖ్య 57 విద్యార్థి యొక్క అల్ప సంఖ్యాక వర్గ,విద్యార్థి హోదా నిశ్చయించుట కొరకు ఎస్.ఎస్.సి. ధృవ పత్రముల ఆధారముగా, చేసుకొనవల్సినదని ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది. అల్ప సంఖ్యాక వర్గ , విద్యార్థి హోదా నిశ్చయమునకు ఏకీకృత ప్రమాణములు జి.ఓ.ఎమ్ సంఖ్య 57 నిర్దేశించినది. నిజాయితీ గల అల్ప సంఖ్యాక వర్గ విద్యార్థుల శ్రేయస్సు కాపాడును , అందుచేత రాత్రికి రాత్రి తప్పుడు మత మార్పిడులకు పాల్పడి , వారి సీట్లు తీసుకుపోకుండా , వారి ప్రవేశములు కాపాడుట కొరకు దీని వలన దానిలో చొరబడుట జరగకుండా సంస్థ యొక్క అల్ప సంఖ్యాక వర్గ, లక్షణము కాపాడును.

5.2. 85% సీట్లు ప్రతిభావంతులైన అల్ప సంఖ్యాక విద్యార్థులతో నింపుట ద్వారా , అటువంటి సంస్థలలో ప్రాధాన్యత ఇచ్చుట ద్వారా , అల్ప సంఖ్యాక విద్యార్థులకు నాణ్యత గల విద్య అందించుటకు, అల్ప సంఖ్యాక విద్యా సంస్థలకు ప్రశ్నించబడిన జి.ఓ.ఎమ్.ఎస్ పూర్తి స్వయం ప్రతి పత్తి అనుమతించబడినది.

5.3. జి.ఓ.ఎమ్.ఎస్ సంఖ్య, 98 కి సంబంధించి , అల్ప సంఖ్యా కేతర అభ్యర్థులతో , ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయుటకు కావల్సిన గణాంక ఆధార సమాచారము పై ఆధారపడియున్నది. కాలేజీల సంఖ్య మరియు అల్ప సంఖ్యాక వర్గమునకు అందుబాటులో ఉన్న సీట్లు మధ్య తీవ్రమైన వ్యత్యాసము ఉన్నట్లు తెలియచేయున్నది , మరియు 2001 జనాభా లెక్కలు కన్నా చాలా అధికంగా ఉన్నది. ప్రతి సంవత్సరం , అల్ప సంఖ్యాక వర్గమునకు చెందిన విద్యాసంస్థలలో, సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోవు ,స్పష్టమైన అవకాశం కన్పిస్తున్నది. అల్ప సంఖ్యాక విద్యా సంస్థల శ్రేయస్సు విషయంలో , అది మంచిది కాబోదు మనసులోని ఈ ఆశయంతో, జి.ఓఎమ్.నెం 98 ఏ విద్యా సంవత్సరములోను 85% మేనేజిమెంట్ కోటాలోని సీట్లు భర్తీ కాకుండా ఉండుటకు నిశ్చయ పరచుకొనుట కొరకు , జారీ చేయబడినది. చెప్పబడిన కోటా , అల్ప సంఖ్యాక వర్గ విద్యార్థులతో భర్తీ కాబడినచో , విద్యలో ఉన్నతిని ప్రోత్సహించుటకు ఎడ్.సెట్ కన్వీనర్ కేటాయించిన , విజయులైన , ప్రతిభావంతులైన అభ్యర్థుల జాబితా నుండి అవి భర్తీ చేయుటకు , జి.ఓ.ఎమ్ నిబంధనలు విధించుట జరిగినది. ఈ పద్ధతి క్రమంలో , నాణ్యమైన విద్యాభ్యాసము కొరకు సి.ఇ.టి అర్హత గల అల్ప సంఖ్యేతర తరగతికి చెందిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వబడినది, అది దేశ శ్రేయస్సుకు సహాయపడును. అల్ప సంఖ్యాక వర్గము యొక్క లాభము కొరకు , వాటి కార్యనిర్వహణ విషయంలో ,అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థల హక్కు విషయంలో ఏ విధంగానూ జి.ఓ.ఎమ్ కలుగ చేసుకొనుట

లేదు. అందుకు విరుద్ధంగా, ఖాళీగా ఉన్న సీట్లు వృధా కాకుండా మరియు అర్హత గల, విశిష్టత గల అభ్యర్థులతో భర్తీ అగునట్లు నిశ్చయ పర్చుకొను చుండును.

5.4. అంతే కాకుండా కౌన్సిలింగ్ పద్ధతి క్రమంలో , ప్రభుత్వ ప్రతినిధి యొక్క ఉనికి , భర్తీ పద్ధతి క్రమము న్యాయ పూర్వకము ,పారదర్శకతో, స్వార్థ రహితము గాను , మరియు విశిష్టత ఆధారితము గాను ఉండునట్లు నిశ్చయ పర్చుకొనుటకు ఉద్దేశించినది. ఏ విధంగానూ , అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థల భర్తీ ప్రక్రియలో జోక్యము చేసుకొనుట లేదు.

5.5. భారత రాజ్యాంగంలోని నిబంధన 30(1) ను సవాలు చేయబడిన జి.ఓ.ఎమ్.ఎస్.లు అతిక్రమించుట లేదు. అల్ప సంఖ్యాకులు అందరూ ,మతము లేక భాష ఆధారముగా , వారికి కావల్సిన విద్యా సంస్థలు ఏర్పాటు మరియు నిర్వహించుకొను హక్కునురాజ్యాంగములోని నిబంధన 30(1) చెప్పుచున్నది. సవాలు చెప్పుచున్నది. సవాలు చేయబడిన జి.ఓ.ఎమ్.ఎస్. , ఏ విధంగానుఅల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థల హక్కులను నిర్వీర్యము చేయుట లేదు. అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థల హక్కు , సంపూర్ణ హక్కు భుక్తము కాదు , నిబంధనల , ప్రాధికారమునకు లోబడి ఉండును. అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థలకు వారికి ఇష్టమైన విద్యార్థులను చేర్చుకొనుటకు , ఇవ్వబడిన రక్షణ , సముచితమైన పరిమితులకు లోబడి ఉండును.

ఈ కోర్ట్ ,**టి.ఎమ్.ఏ.పాయ్ ఫౌండేషన్ మరియు ఇతరులు మరియు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇతరులు** (1) కేసు తీర్పులు ఈ క్రింది విధముగా నిర్ణాయించుట జరిగినది:-

“ రాజ్యాంగంలోని నిబంధన 30 కి లోబడిన నిర్దేశించిన ప్రకారం , వారికి కావల్సిన విద్యా సంస్థ నిర్వహించుకొనుటకు , విద్యార్థులను తీసుకొను హక్కు అనునది ఒక ముఖ్యమైన పార్శ్వము, రాష్ట్ర ప్రభుత్వం లేక విశ్వ విద్యాలయము, అటువంటి హక్కులో కలుగ చేసుకొనుట

యోగ్యత విషయంలో తగినంత జాగరూకత, పారదర్శకత , ఆధారంగా, ఎయిడ్ – లభించని విద్యా సంస్థలు ప్రవేశములు జరిగినంత వరకు , జోక్యము చేసుకొనుటకు అర్హత కలిగి ఉండరు.

నిర్వహణా అధికార హక్కు నిరంకుశ మైనది కానప్పుడు , విద్యా ప్రామాణముల , మరియు మంచి ప్రామాణముల నిర్వహణ, మరీ హెచ్చుగా వృతి విద్యా సంస్థలలో ప్రవేశముల విషయములో నిశ్చిత కొరకు, క్రమ బద్దీకరణ చర్యలు ఉండవచ్చును.

(నొక్కి చెప్పుట ఇవ్వబడినది)

------------------------

1 (2002) 8 ఎస్.సి.సి. 481.

అల్ప సంఖ్యాక వర్గ విద్యా సంస్థలు , వారి మతము గురించి బహిరంగంగా చెప్పుకొనుటకు , వ్యాప్తి చేసుకొనుటకు , మరియు ఆచరించుటకు లేక వారి విద్యాసంస్థలు స్థాపించుకొనుటకు , మరియు నిర్వహించుటకు , సవాలు చేయబడిన జి.ఓ.ఎమ్.ఎస్. ఎటువంటి నిర్బంధములు విధించుట లేదు. బి.ఇడి. , కోర్సులో ప్రవేశము కొరకు అభ్యర్థి యొక్క అల్ప సంఖ్యాక హోదానిశ్చాయించుటకు మాత్రమే, ప్రమాణములు నిర్దేశించుట జరిగినది. ఒక వ్యక్తి యొక్క కోరుకున్న మతము విషయంలో నిర్బంధము లేక పరిమితులు విధించుటతో సమానము కాదు.

5.7. సవాలు చేయబడిన జి.ఓ.ఎమ్.ఎస్. అనునది , రాజ్యాంగ బద్దమైనది కాదని , మరియు ప్రాథమిక హక్కులకు భంగకరమని , వాది – విద్యాసంస్థ యొక్క వాదన , తిరస్కరించబడవల్సినదే.

5.8 సవాలు కాబడిన జి.ఓ.ఎమ్.ఎస్. లు 2006–2007 విద్యా సంవత్సరము నుండి ,ఆచరణతో తీసుకురాబడినవి. అప్పటి నుండి ఈ జి.ఎమ్ఎస్. ,లు అమలులోనే ఉండిపోయినవి. ఆంధ్రప్రదేశ్

లోని అన్ని అల్ప సంఖ్యాక వర్గ విద్యాసంస్థలు, వాది – సంస్థతో కలసి , గత పదమూడు విద్యా సంవత్సరములుగా ఇటువంటి అన్ని జి.ఓ.ఎమ్.ఎస్.లను ,ఏటువంటి ఫిర్యాదు లేకుండా అనుసరించుట జరుగుచున్నది. ఈ దశలో వాటిని నిలిపి వేయుటకు ఎటువంటి న్యాయ పూర్వకమైన కారణము లేదు. పైన పేర్కొన్న చర్చ దృష్ట్యా , ఎటువంటి విశిష్టత లేని కారణాంగ , సివిల్ అప్పీళ్ళు మరియు రిట్ పిటిషన్లు కొట్టివేయబడినవి. అన్ని మిగిలి ఉన్న అప్లికేషన్లు , ఏమైనా ఉన్నట్లైతే , అవి కూడా అదే ప్రకారంగా కొట్టి వేయబడినవి. ఆ ప్రకారంగా ఉత్తర్వులు.

( న్యాయమూర్తి )

ఇందుమల్హోత్రా

(న్యాయమూర్తి )

సంజీవ్ ఖన్నా

న్యూఢిల్లీ
సెప్టెంబర్, 25,2019.

గమనిక:–స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు /ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున తీర్పు ప్రామాణికమైనది.